# ఆగం కావద్దు..ఆలోచించి ఓటేయండి

● ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్



శారదానగర్‌లో బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను స్థానికులకు అందజేస్తున్న కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, నవంబర్ 20 : ఎన్నికలు వచ్చాయని ఆగం కావద్దని...ఆలోచించి ఓటేయాలని అంబర్‌పేట నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్ అన్నారు. బీఆర్ఎస్‌తోనే సంక్షేమం సాధ్యమని చెప్పారు. బాగ్అంబర్‌పేట డివిజన్‌లోని బతుకమ్మకుంట, నందనవనం కాలనీ, శారదానగర్ తదితర ప్రాంతాలలో డివిజన్ కార్పొరేటర్ బి. పద్మావెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడీపీరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి తాను నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులను వివరించారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను తెలియజేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కాలేరు మాట్లాడుతూ ఆచరణ సాధ్యం కాని గ్యారెంటీలతో అబద్ధపు హామీలిస్తూ ప్రజలను మభ్యపెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అనేక వాగ్దానాలు చేస్తున్నారని, అభివృద్ధి, సంక్షేమం కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ నాయకత్వంలోనే సాధ్యమన్నారు. నియోజకవర్గంలో ఎక్కడకు వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, కారు గుర్తుకు ఓటు వేస్తామని చెబుతున్నారన్నారు. పలుబస్తీలలో మహిళలు ఇంటి బయటకు వచ్చి హారతులు పడుతున్నారని పేర్కొన్నా రు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**అభివృద్ధికి అండగా నిలవాలి..**

సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. సోమవారం అంబర్‌పేట నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో బీఆర్ఎస్ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ బాగ్అంబర్‌పేట డివిజన్‌లోని బతుకమ్మకుంట, సాయి మధురానగర్, నందనవనం కాలనీ తదితర ప్రాంతాలలో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని వారికి వివరించారు. సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోను కూడా వారికి చెప్పారు. అనంతరం కాలేరు మాట్లాడుతూ అంబర్‌పేట నియోజకవర్గంలో తాను అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించానన్నారు. అంబర్‌పేట అభివృద్ధి పూ వీలైతే కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ఛే నెంబర్, అంబర్‌పేట మహంకాళి టెంపుల్, నింబోలిఅడ్డా మహంకాళి టెంపుల్ వద్ద ఎక్కడైనా సరే చర్చకు సిద్ధం కావాలన్నారు. కేంద్ర మంత్రిగా నాలుగేళ్ల కాలంలో అత్యధిక మెజార్టీ ఇచ్చిన అంబర్‌పేటకు ఏమీ చేశారని ప్రశ్నించారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని ఓటర్లను కోరారు.



బాగ్అంబర్‌పేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



ప్రభుత్వ పథకాలను మహిళలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్న కాలేరు వెంకటేశ్



జైస్వాల్‌గార్డెన్‌లో కాలేరుకు మద్దతుగా ప్రచారం చేస్తున్న కాలేరు పద్మ



కాలేరును గెలిపించాలని గోల్నాకలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మహిళలు



నందనవనం కాలనీలో వ్యాపారస్తులను ఓట్లు అభ్యర్థిస్తున్న కాలేరు వెంకటేశ్

## మున్నూరుకాపులు బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

కాచిగూడ, నవంబర్ 20 : అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ వ్యాప్తంగా పోటీ చేస్తున్న 10 మంది మున్నూరుకాపు బీఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్ మున్నూరుకాపులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం కాచిగూడ మహా సభ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 20 శాతం ఉన్న మున్నూరుకాపులకు ఇతర రాజకీయ పార్టీల కంటే బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ మున్నూరుకాపులకు 10 సీట్లను కేటాయించడం అభినందనీయమని, రాజకీయంగా అణగదొక్కడానికి తక్కువ సీట్లు కేటాయించిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మున్నూరుకాపులు తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు మహా సభ ప్రతినిధులు ఆకుల నగేశ్, దండు నరేందర్, ఏనుగుల హరీశ్, పద్మనాభం, పద్మారావు, వెంకటేశ్వర్‌రావు, సతీశ్, చంద్రకాంత్, సిరిగిరి రాజు, సాయిప్రసాద్, దయానంద్, అన్నపూర్ణ, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు పోస్టల్ బ్యాలెట్ల పంపిణీ

అంబర్‌పేట, నవంబర్ 20 : ఓటు వేయలేని దివ్యాంగులు, 80 సంవత్సరాలపై బడిన వారికి ఈ నెల 21, 22వ తేదీల్లో పోస్టల్ బ్యాలెట్లను పంపిణీ చేయనున్నట్లు అంబర్‌పేట ఎన్నికల రిటర్నింగ్ అధికారి అపర్ణ తెలిపారు. అంబర్‌పేట నియోజకవర్గంలో ఈ ఓట్లు 51 ఉన్నాయని, తమ సిబ్బంది వారి ఇంటికి వెళ్లి పోస్టల్ బ్యాలెట్ అందజేసి ఓటు వేయించుకొని వస్తారని తెలిపారు. వారు పోలింగ్ బూత్‌కు వచ్చి ఓటు వేయలేని పరిస్థితి ఉండడంతో ఎన్నికల కమిషన్ ఈ నిర్ణయం తీసుకుందన్నారు.

## కాలేరుకు మార్వాడీల మద్దతు..



కాలేరు వెంకటేశ్‌కు మద్దతు తెలుపుతున్న కాచిగూడ రాయల్ అపార్ట్‌మెంట్ మార్వాడీలు

కాచిగూడ, నవంబర్ 20 : కండ్ల ముందు అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్ పార్టీని విశ్వసిస్తున్నారని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. కాచిగూడలోని రాయల్ అపార్ట్‌మెంట్‌లోని 350 మంది మార్వాడీలు సోమవారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధిని చూసి రాజకీయాలకు అతీతంగా ప్రజలందరు బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తున్నారని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు కావడంతో ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఎంతగానో ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు ఏదో ఒక సంక్షేమ పథకాన్ని అనుభవిస్తున్నారని, ప్రజలు బీఆర్ఎస్‌వైపు మొగ్గు చూపుతూ, సీఎం కేసీఆర్ పరిపాలనకు జేజేలు పలుకుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వైపు చూస్తున్న ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఆదరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎర్ర భీష్మదేవ్, రాంచందర్‌రాజు, శ్రీశైలం, సాయి, శ్రీకాంత్, యోగేశ్ పాల్గొన్నారు.

## కాలేరుకు మద్దతుగా ఇంటింటికీ ప్రచారం ..



అంబర్‌పేట డివిజన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు మద్దతుగా ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. సోమవారం ఆ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రేమ్‌నగర్‌లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలసి ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. – గోల్నాక, నవంబర్ 20



బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ విజయాన్ని ఆకాంక్షిస్తూ సోమవారం గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డన్‌లో ఆయన సతీమణి, మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మావెంకటేశ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి కాలేరు వెంకటేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె మహిళలకు బొట్టు పెడుతూ ప్రచారం నిర్వహించారు.

– గోల్నాక, నవంబర్ 20



బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో అన్ని వర్గాల ప్రజలకు అనుకూలంగా ఉందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గోనె ప్రదీప్‌రావు అన్నారు. సోమవారం తిలక్‌నగర్, గోల్నాక, తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు మద్దతుగా కార్యకర్తలతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం గోనె ప్రదీప్‌రావు మాట్లాడుతూ కేవలం నలుగున్నర ఏండ్లలోనే అంబర్‌పేట నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేశాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్‌రావు, జగదీశ్, రాజు పాల్గొన్నారు. – కాచిగూడ, నవంబర్ 20